## నల్లవాగు ప్రాజెక్టులో 1938 క్యూసెక్కుల నీరు



నల్లవాగు ప్రాజెక్టుకు వరద ఉధృతి దృశ్యం

**సిర్గాపూర్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు జాలాశయానికి వరద నీరు ఉధృతంగా చేరుతోంది. జలాశయానికి 1938 క్యూసెక్కుల వరద నీరు ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వార 30 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వార 10 క్యూసెక్కులు, అలుగు మీదుగా 1898 క్యూసెక్కుల వరద దిగువకు మంజీరా నదిలో కలుస్తున్నాయని ఏఈ శ్రీకాంత్ వివరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## చెరువుకు మరమ్మతులు చేపట్టండి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం వర్షాలు కురుస్తుండటంతో చెరువుకు బుంగపడి నీరు వృధాగా పోతున్నాయని రుద్రారం, చందంపేట గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులుగా కురిసిన వానలకు ఇరు గ్రామాల శివారులలోని పెద్ద చెరువుకు వరద నీరు చేరడంతో బుంగ పడింది. గ్రామస్తులు కలిసికట్టుగా ఇసుక బస్తాలకు అడ్డుగా పెట్టి తాత్కాలికంగా నీటి వృదాను ఆపగలిగారు. ప్రతి సంవత్సరం ఇలానే జరుగుతుందని, జిల్లా పాలానాధికారి కాని ఆర్డివో కాని స్పందించి తక్షణమే చెరువు మరమ్మత్తు పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



గండి పడిన చెరువుకు తాత్కాలికంగా బస్తాలను అడ్డుపెడుతున్న గ్రామస్తులు



గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు

## కౌడిపల్లిలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఆరోగ్య మంత్రి

**కౌడిపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గడిచిన నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు కౌడిపల్లిలోని మిని ట్యాంక్‌బండ్ అలుగు పొంగిపొర్లుతుండటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఏడేళ్ల తర్వాత కౌడిపల్లి మినీ ట్యాంక్‌బండ్ అలుగు పారడం తెలిసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్‌రెడ్డి, టిపిసిసి జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజీరెడ్డి బుధవారం పురోహితులు కోలచల సుమన్‌శర్మ వేదమంత్రాల నడుమ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మినీట్యాంక్ బండ్‌లో పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ వరుణుడి కరుణతో పెద్ద చెరువు నిండుకుండలా నీటితో నిండిపోయినందున సంతోషంగా ఉందన్నారు. మినీ ట్యాంక్‌బండ ద్వారా మత్స్య సంపద పెరిగి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆ గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ కాలేరు శివాంజనేయులు, కౌడిపల్లి గ్రామ కారోబార్ యేల్లం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజిరంపేట మల్లేశం, కౌడిపల్లి మిని ట్యాంక్ బండ్ చేపల పెంపక గుత్తేదారు భుజిరంపేట దుర్గేష్, కాంగ్రెస్ కార్యకర్తలు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ పాలకవర్గం



మంత్రి దామోదర్ రాజనర్సింహతో గజ్వేల్ ఏఎంసి చైర్మన్, డైరెక్టర్లు

**గజ్వేల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్‌లు పాలకవర్గ సభ్యులతో కలిసి బుధవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మను హైద్రాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి త్వరలో నిర్వహించే ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, సముద్రాల హరినాథ్‌గుప్త, మహంకాళి శ్రీనివాస్‌గుప్త, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, డాక్టర్ వాహిద్, యాదగిరి, నల్ల భానుప్రియ, రామాగౌడ్, నర్సింలుగౌడ్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## ఇద్దరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ మండలాల్లోని ఉపాధ్యాయులను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఇందులో పెద్దశంకరంపేట మండలంలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాల ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు గజవాడ చంద్ర ప్రకాష్, మల్కాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులు శేఖర్‌గౌడ్ అవార్డులుపొందినవారిలో ఉన్నారు. ఇద్దరూ జిల్లా అవార్డులకు ఎంపికైనందున మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కాలిపోయిన ఇంటిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



మాయినెల్లిలో కాలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయినెల్లి గ్రామంలో గ్రామానికి చెంది నాగిశెట్టి ఇల్లు ప్రమాదావశాస్తు కాలిపోయిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఇల్లు కాలిపోయిన నాగిశెట్టికి ఎమ్మెల్యే, ఎంపిలు తక్షణ సహాయంకింద 50వేల రూపాయలను అందచేయాలని, ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పండరి, మాజీ సర్పంచ్ విఠల్‌రావు పాటిల్, మాజీ ఉప సర్పంచ్ బసవరాజ్, నాయకులు సంగప్ప, జాబా, విఠల్, ఇంద్రజిత్, జగ్గప్ప, శర్మ, బస్వ పాటిల్, రమేష్ పాటిల్, శ్రీధర్ పాటిల్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పండగలు జరుపుకోవాలి : డిఎస్‌పి

**జహీరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రానున్న వినాయక చవితి, మిలాద్ ఉన్‌నబీ పండగలను ప్రజలు ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని పివిఆర్‌గార్డెన్‌లో ఏర్పాటుచేసిన పీస్ కమిటి సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం ప్రశాంతతకు నిలయమని, మతసామరస్యాలకు ప్రతీకగా నిలుస్తుందని గుర్తు చేశారు. వినాయక మండపాలవద్ద డీజేసౌండ్లను ఉపయోగించవద్దన్నారు. పండగల సందర్భంలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయవద్దని హెచ్చరించారు. వినాయక మండపాల వద్ద సమస్యలు ఉత్పన్నమయితే నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎస్ రాజు, సిఐ శివలింగం, ఎస్ఐ ఎం కాశీనాథ్, ఆయా శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





జలమయమైన హుస్నాబాద్ టౌన్, కోహేడలో ఇళ్లల్లోకి చేరిన వరద నీటిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

# జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు

- మరోపక్క పొంగుతున్న చెరువులు,కుంటలు
- రహదారుల్లో నిలిచిపోయిన రాకపోకలు
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- ఇబ్బందుల్లో ప్రజలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల తో ఒకపక్క చెరువులు, కుంటలు పొంగిపొర్లుతుండగా మరోపక్క లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అంత ఇంత కాదు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా రెవెన్యూ, పోలీసు అధికారులు రాకపోకలను నిలిపివేశారు. వర్షాలు కొద్దిగా తగ్గు ముఖం పట్టినా వాగులు, వంకలు మాత్రం ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేట మీదుగా హన్మకొండ వెళ్లే జాతీయ రహదారిపై బస్వాపూర్‌లో మోయతుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలను నిలిపివేశారు. దీంతో సిద్దిపేట మీదుగా హన్మకొండ, వరంగల్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నంగునూర్ మండలం అక్కెనపల్లి పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగుగడ్డ గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీనికితోడు మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో వరద నీరు ప్రవహించడంతో గ్రామంలోని పలు నివాసిత ప్రాంతాలు ముంపు గురికావడంతో తాత్కాలికంగా బాధితులను రైతువేదికలోకి మార్చారు. బెజ్జంకి మండలంలోని తోటపల్లిలో ఓ వ్యక్తి చేపల వేటకు వెళ్లి వరదలో చిక్కుకొని మృతి చెందారు. జిల్లాలో పొంట పొలాలకు సైతం తీవ్రంగా నష్టం వాటిల్లింది. పొలాలు చెరువు, కుంటలను తలపిస్తుండడంతో బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నీటిలో చిక్కుకున్న కార్మికులు..కాపాడిన పోలీసులు**

బస్వాపూర్ వరదలో బ్రిడ్జి వద్ద పనులు చేస్తున్న 8 మంది కార్మికులు వరద నీటిలో చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఏసీపీ సతీష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పోలీసులు రిస్క్‌చేసి కాపాడారు. బస్వాపూర్ ఎరుకుల కాలనీలో వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి చేరడంతో బాధితులను రైతువేదికకు తరలించారు. హుస్నాబాద్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావ డంతో అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అంత ఇంతకాదు. అలాగే కోహేడలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలయమైనాయి. భూం పల్లి అక్బర్‌పేట కూడవెల్లి వాగు ఉధృతంగా ప్రవహి స్తుంది. దీంతో అటువైపు ఎవరూ వెళ్లకుండా ఏర్పాట్లు చేశారు.

**కూలిన 126 ఇళ్లు...**

జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో భారీ వర్షాల మూలంగా సుమారు 126 పెంకుటిండ్లు కూలిపోయినట్లు సమాచారం కొన్ని పాక్షికంగా దెబ్బతినగా మరికొన్ని పూర్తిగా కూలిపోయినట్లు తెలుస్తుంది. ఇండ్లు కూలీ పోయిన బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# అధైర్యపడొద్దు..ప్రభుత్వం అండగా ఉంటుంది

**జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**కోహేడ/నంగునూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** భారీ వర్షాల మూలంగా కోహేడ మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బుధవారం సీపీ డా॥అనురాధతో కలిసి పరిశీలించారు. ఇండ్లలోకి వచ్చిన వరద నీటిని వరదతో నీటితో దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించారు. బాధితులు ఆధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోయిన వరద నీటిని వెంటనే జెసిబిల సహాయంతో నాలాలోకి పంపించాలన్నారు. కూలీపోయిన ఇండ్ల వివరాలను అందించాలన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణలు గుర్తించి వెంటనే నివేదిక అందించాలన్నారు. బడుగుల చెరువు నుంచి తీగలకుంటపల్లి చెరువు వరకు నాలాను పూర్తిగా నిర్మించడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. శానిటేషన్ పనులు త్వరగా చేపట్టాలన్నారు. ఆయన వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ఏసీపీ సతీష్, ఎస్ఐ అభిలాష్, తహశీల్దార్ సురేఖ, ఎంపిఓ శోభ ఉన్నారు.

**నంగునూర్‌లో...**

నంగునూర్ మండల పరిధిలోని అక్కెనపల్లిలో భారీ వర్షాల మూలంగా ముంపుకుగురై తాత్కాలికంగా రైతువేదికలో ఆశ్రయం పొందిన బాధితులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి బుధవారం కలిసి ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా అదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆహారం ఇతర అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బాధితుల పూర్తి వివరాలను నివేదిక రూపంలో అందించాలని తహాశీల్దార్ సరితను ఆదేశించారు. ఆయన వెంట సీపీ అనురాధ, ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.



అక్కనపల్లిలో వరద ముంపు బాధితులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## 6న అందుబాటులో ఓటరు జాబితా

**-ఎంపిడిఓ మల్సూర్ నాయక్**

**సిర్గాపూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో వార్డు వారిగా ఓటర్ల జాబితాను ఈనెల 6న అందుబాటులో ఉంచనున్నట్లు ఎంపిడిఓ మల్సూర్‌నాయక్ తెలిపారు. బుధవారం సిర్గాపూర్‌లోని మండల పరిషత్ కార్యాలయలో పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఓటర్ లిస్టును పరిశీలించి ఈ నెల 7 నుంచి 13వ తారీఖు వరకు వార్డుల్ల ఓటర్ల చేర్పుల మార్పులకు ధరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. గ్రామాల అభివృద్ధి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పరిశుభ్రతపై పలు సూచనలు సలహాలు అందచేశారు. కార్యక్రమంలో ఎంపిఓ బ్రహ్మం, ఎఎస్ఐ రవి గౌడ్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులు సూచనలు చేస్తున్న ఎంపిడిఓ

# వలస కుటుంబాల కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** కాజిపల్లిలోని వలస కుటుంబాల కాలనీలో మౌలిక వసతులు మెరుగుకు కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బొల్లారం, కాజిపల్లి గ్రామాలలో పర్యటించారు. కలెక్టర్ ముందుగా ఖాజిపల్లి గ్రామంలో జిఎంఆర్ కాలనీలో వలస కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వలస కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కావలసి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పాఠశాలను తనీఖీ చేశారు. జిన్నారం మండలంలో తాగు నీటి ఎద్దడికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌ఎస్ కోసం ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ క్రాంతి తనిఖీచేశారు.ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై రోగులకు నమ్మకం కలిగించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సమయ పాలన పాటించాలని, వర్షాల కారణంగా వైరల్ ఫీవర్, సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బొల్లారంలో బిఎల్‌వోలు సర్వే చేస్తున్న ఓటరు జాబితా ఎస్ఎస్ఆర్ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా సర్వే పరిశీలించారు. అనంతరం గ్రామ శివారులోని మాధవకుంట చెరువును పరిశీలించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు,చెరువులను కాపాడుకోవాలని అన్నారు.గ్రామంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్ఎస్ఆర్ ఫండ్స్ కింద అవసరమైన మరమ్మత్తు పనులు, మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ గాయత్రి దేవి,తహసీల్దార్ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ రోజా బాల్‌రెడ్డి, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు సబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి




మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**వరద బాధితులను ఆదుకోవడానికి**

## ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో ఖమ్మం, మహబూబ్‌బాద్‌లో తీరని నష్టం జరిగిందని అక్కడి వరద బాధితులను ఆదుకోవడానికి బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు ఒక నెల జీతం విరాళంగా ఇవ్వాలని మాజీ సిఎం కెసిఆర్ నిర్ణయించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం, మహబూబ్‌బాద్‌లో వరదల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని రకాల వస్తువులు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని తెలిపారు. వరద బాధితులను ఆదుకోవడానికి సిద్దిపేట నుంచి 6 లారీల్లో వివిధ వస్తు సామాగ్రిని పంపించడం జరుగుతుందన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి సిద్దిపేటలోని వ్యాపారులు, సంపన్నులు ముందుకు రావాలన్నారు. సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఒక నెల గౌరవ వేతనం విరాళం ఇవ్వడానికి ముందుకు రావడంతో మంత్రి వారిని అభినందించారు. అలాగే సిద్దిపేట ఐఎంఏ ప్రతినిధులు వరద బాధితులకు తమ వంతుగా రూ. 1లక్ష చెక్కును అందజేయడంతో వారిని అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి అమర్‌నాథ్ సేవా సమితి, కేదార్ నాథ్ సేవా సమితి, వ్యాపారులు ముందుకు రావడంతో దాతలకు మాజీ మంత్రి కృతజ్ఞలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అమర్‌నాథ్ సేవా సమితి సేవలు దేశ వ్యాప్తంగా విస్తరించడం సంతోషంగా ఉందన్నారు. అమర్‌నాథ్ సేవా సమితి ప్రతినిధులు కొర్తివాడ లక్ష్మణ్, నేతి కైలాసం, చిన్నా, ఉప్పల భూపతి, రమేష్, పరమేశ్వర్, బిఆర్‌ఎస్ నాయకలు రాజనర్సు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రతతో కూడిన సిఆర్‌టిలుగా గిరిజన పాఠశాల ఉపాధ్యాయులను గుర్తించాలి



మంత్రికి వినతిపత్రాన్ని అందించిన గిరిజన పాఠశాల ఉపాధ్యాయులు

**కౌడిపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్‌ట్రక్టర్ ఉపాధ్యాయులను ఉద్యోగ భద్రత కూడిన సిఆర్‌టిలుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలంటు ఉపాధ్యాయులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మకు వినతి పత్రాన్ని అందించారు. బుధవారం నాడు కౌడిపల్లిలోని మిని ట్యాంక్ బండ్‌లో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేయడానికి విచ్చేసిన మంత్రికి ఉపాధ్యాయులు కలిసి తమ కష్టాలను తెలుపుకున్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు గౌరవ వేతనం పెంపుదలతో కూడిన 12 నెలల జీతాన్ని ఆమలె చేయాలని వారు మంత్రితో మొరపెట్టికున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఎ. సత్యాగౌడు, బి. నరేందర్, పి. రాజేశ్వరి, ఎం. మంజుల, టి. వినోద, ఆర్ గేమ్ సింగ్, టి. పనిల్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అర్చన

**వెల్దుర్తి, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఎస్‌ఏగా పనిచేస్తున్న అర్చన జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. బుధవారం ప్రధానోపా ధ్యాయులు సాంబయ్య తోపాటు ఉపాధ్యాయులు ఆమెను అభినందించింది.

## దాడికి పాల్పడిన వ్యక్తిని విధుల నుంచి తొలగించాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమానికి హజరైన మండల ఆశా వర్కర్‌ల పట్ల దురుసుగా ప్రవర్తించి, చేయి చేసుకున్న ఆసుపత్రి హెల్త్ సూపర్‌వైజర్ అనిల్ డెవిడ్‌ను విధుల నుండి వెంటనే లొలగించాలని ఆశాలు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షురాలు సమత, సీఐటియూ జిల్లానాయకుడు అజయ్ వైద్యాధికారి సాయిసింధూను కలిసి మాట్లాడారు. మహిళ అని చూడకుండా ఆశా చేయి పట్టుకొని బయటకు గెంటి వేసిన వాడిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సందర్భంగా వారు ఆందోళన చేపడితే వారితో మాట్లాడిన వైద్యాధికారి సాయిసింధూ శాఖపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హమినిచ్చారు. జిల్లా వైద్యాధికారి శ్రీరాంకు సమాచారం ఉన్నందున రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. నేను మహిళా వైద్యురాలినేనని, నా తోటి సిబ్బందికి ఇలా జరగడం బాధాకరంగా ఉందన్నారు. మహిళలపై దాడికి పాల్పడితే ఎంతటి వారినైన శిక్షించాల్సిందే అని అన్నారు.



ఆశాలతో మాట్లాడుతున్న వైద్యాధికారి సాయి సింధు

## ఇళ్ళు దెబ్బతిన్న బాధితులను పరామర్శించిన బిజెపి నాయకులు

**హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబరు4, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పలు వార్డుల్లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లతో పాటు వరద నీరు చేరిన ఇండ్లు, కిరాణా షాపుల బాధితులకు బుధవారం రోజున బిజెపి పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ ఒడ్డిలు వారి ఇండ్లను సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు ,పంట పొలాలలోకి నీరు చేరి నష్టపోయిన బిదితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులువేణుగోపాల్‌రావు, రాజేంద్రప్రసాద్, లక్ష్మణ్,చందు, సమ్మయ్య, చిట్టిగోపాల్‌రెడ్డి,విద్యాసాగర్,సంతోష్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రులపై దాడి అమానుషం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబరు4, ప్రభాతవార్త :** ఖమ్మంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రుల వాహనాలపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు దాడి చేయడం అమానుషం అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. బుదవారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ ంలో మాట్లాడుతూ ఖమ్మంలో వరత ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన ప్రజలను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్‌రావు,జగదీష్‌రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,పువ్వాడ అజయ్‌లు ప్రయాణిస్తున్న వాహణంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననుండి ప్రతిపక్షనాయకుల, సలహాలు,సూచనలు స్వీకరించకుండా కొంత మందిని రెచ్చగొట్టి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై భౌతికదాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజాప్రతినిధులకు ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని గుర్తు చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్తే దాడులు చేయడం అనేది నీచ సంస్కృతి అని విమర్శించారు. రాష్ట్రంలో మాజీ మంత్రులపైనే దాడులు జరిగితే ఇక ప్రజాస్వామ్యం ,ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి పిరికి పంది దాడులకు బిఆర్ఎస్ పార్టీ బయపడదని, ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజా క్షేత్రంలో తిరుగుతూనే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు.

### వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు,మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన మేరకు ప్రజలు అత్యవసర సమయంలో తప్పితే భయట తిరగకూడదని. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

### మండల కన్వినర్‌గా గిరి ప్రసాద్

**అక్కన్నపేట, సెప్టెంబరు4, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అక్కన్నపేట మండల కన్వినర్‌గా గిరి ప్రసాద్‌ను నియమిస్తూ కన్వినర్‌గా నియమిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు బుధవారం రోజున ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అక్కన్నపేట మండల కన్వినర్‌గా ప్రసాద్, కోకన్వినర్‌గా కామాద్రి రాజశేఖర్‌లతో పాటు హుస్నా బాద్ డివిజన్ కన్వినర్‌గా యాస శ్రీనివాస్‌లను ఎన్నుకోవడం జరిగింద న్నారు .అయిత నూతనంగా ఎస్సి వర్గీకరణ పోరాట సమితి కన్వినర్ కోకన్వి నర్‌లుగా ఎన్నికైన నాయకులకు మాల మహానాడు నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసమావేశంలో నాయకులుమాశం కొమురయ్య, సొల్లు రాజు,వెంకటస్వామిలనుకమిటీలోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

## శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉండొద్దు

### -మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, సెప్టెంబరు4, ప్రభాతవార్త** శిథిలావస్థకు చేరినఇండ్లల్లో ప్రజలు ఉండ వద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి పట్టణంలోని ఎల్లమ్మ చెరువుతోపాటు పట్టణంలో కూలిపోయిన ఇండ్లు ప్రధాన రహదారిపై ఉన్న దుకాణా దారుల,నివాస గృహాల్లోకి నీరు చేరగా వారి ఇండ్లు,దుకాణాలు, శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారిని ఆఇండ్ల నుండి సురక్షిత ప్రాంతాలకు వెల్లాలని సూచించారు. ఇ ండ్లు కూలిన వారికి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించేందకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలుఎక్కువగా పడుతున్న నేపధ్యంలో ప్రజలు అత్యవసర సమయంలో తప్పితే భయటకు రావొద్దని, శిథిలావస్థకు చేరినఇండ్లలో ఉన్న ప్రజలువెంటనే ఆ ఇంట్లో నుండిసురక్షిత ప్రాంతాలకు వెల్లాలని సూచించారు. పట్టణ ప్రజలకు వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే ఫోన్ ద్వార సమాచారం అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

## రాయపోల్ మండల ఎస్టీటీయు నూతన కార్యవర్గం

**రాయపోల్ సెప్టెంబర్4 ప్రభాతవార్త** రాయపోల్ మండల ఎస్టీటీయు కార్యవర్గంనుబుధవారం ఎన్నుకున్నారు. రాయపోల్ మండల ఎస్టీటీయు నూతన అధ్యక్షులుగా జి భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా ఎస్ నరసింహా. కోశాధికారిగా టీ నరేష్,మహిళ అధ్యక్షురాలుగా సిహెచ్ రామాదేవి,ఉపాధ్యక్షులుగా ఎస్ రాజు,జి. శిరీష, కార్యవర్గసభ్యులుగా జినరేష్,పి లక్ష్మినారాయణ, అండాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాయపోల్ మండలంలో పనిచేస్తున్న సెకండరీగ్రేడ్ టీచర్లంతా కలిసి తమ మాతృసంఘం ఎస్టీటీయు మండల కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాయపోల్ మండల ఎస్టీటీయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## పేదలకు కొండంత భరోసా కళ్యాణలక్ష్మి పథకం

### ప్రభుత్వం చెక్కులను వెంటనే పంపిణీ చేయాలి

**గజ్వేల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేద ప్రజల ఇళ్లలో పెళ్ళికి కొండంత భరోసాగా నిలిచాయని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసుశ్రీనివాస్ అన్నారు. బుధవారంస్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో వివాహాలు చేసుకొని కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకు చెక్కులు పంపిణీచేయకపోవడంవిచారకరమనిఅన్నారు. బిఆర్ఎస్‌ప్రభుత్వంహయాంలో ఈ పథకాలద్వారా పేద కుటుంబాలకు ఒకలక్ష నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క చెక్కును కూడా పంపిణీ చేయలేదని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 500 మంది లబ్ధిదారులు చెక్కుల కోసం ఎదిరిచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

### బాధిత కుటుంబాలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు

**బెజ్జంకి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని ఇండ్లు కూలిపోయిన బాధితులను తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,ఆర్ఐసతీస్,ఎఎస్ఐ శంకర్‌రావులు పరిశీలించి బాధితులకుపునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడికి తరలించారు. మండల వ్యాప్తంగాశిథిలావస్థలోఉన్న ఇళ్ళనుఖాళీ చేసి బాధితులను వారి గ్రామాల్లో ఉన్న కమ్యూనిటీ హాల్లల్లో నివాసముండాలని సూచించారు. గాగిల్లాపూర్ ఎస్సీకాలనీలో ఇండ్లల్లోకి వరదనీరు చేరడంతో బాధితులను పరామర్శించి వారినిపునరావాస కేంద్రాలకు తరలించారు.

కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు బండిపల్లి రాజు, జెల్ల ప్రభాకర్, నాయకులు శానగొండ శరత్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో దయనీయంగా విద్యారంగం

## ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా దయనీయంగా మారిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ ఆరోపించారు. బుధవారం నాడు ఏబీవీపీ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీలలో నల్గొండలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో విద్యారంగ స్థితి మరియు రాష్ట్ర స్థితిపై చర్చించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని, నియంత పోకడలు పోవడం లేదని అన్నారు. గత పాలకులు విద్యారంగాన్ని పూర్తి విధ్వంసం చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. పేద మధ్యతరగతుల సంజీవని లాగా ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. గత మూడు సంవత్సరాలుగా 7500 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నా, ఈ ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు తీవ్రంగా పరిగణించాయన్నారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్ ద్వారా పదిహేను లక్షల పైగా విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారని తెలిపారు. ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలలో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న 7500 కోట్ల స్కాలర్‌షిప్ మరియు ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు భాను, అర్జున్, దుర్గాప్రసాద్, దీక్షిత్, భరత్, మణికంఠ, స్వాతిక, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షునిగా

## బలరాం కాంబ్లే

**జహీరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షులుగా బలరాం కాంబ్లే మహేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహాత్మా జ్యోతిబా పూలే, ఛత్రపతి సాహుజీ మహారాజ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బావజాలాన్ని వ్యాపించడంతో పాటు అణగారిన వర్గాల గొంతుని మరింత ప్రభావంతంగా వినిపించడంలో భీమ్ ఆర్మీ ముందుంటుందన్నారు. స్పష్టమైనఉద్యమ స్ఫూర్తితో బడుగు,బలహీనవర్గాలపై డాక్టర్ అంబేద్కర్, మన్య



భీమ్ ఆర్మీ అధ్యక్షులకు నియామక పత్రం అందచేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్

కాన్షిరామ్ ఆలోచన విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి భీమ్ ఆర్మీ భారత్ (ఏక్తా మిషన్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బలరం కాంబ్లేను నియమించామన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల ప్రతిజ్ఞ

**రామాయంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో బుధవారం నాడు ఐసిడిఎస్ఆధ్వర్యంలోఅంగన్‌వాడీ సెంటర్12లో సూపర్‌వైజర్ సృజన ఆధ్వర్యంలో టీచర్లు ప్రతిజ్ఞ నిర్వహించారు. విహెచ్ఎస్ఎన్‌డి కార్యక్రమం1 ను నిర్వహించి పోషణ మాసం సందర్భంగా గర్భిణీ స్త్రీలు మరియు తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి మరియు బాలంతలు, తల్లులు పాల్గొన్నారు.

## సంగాయిపేటలో వర్షానికి కూలిన ఇల్లు

**కొల్చారం, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ముత్యంగారి నరేందర్‌రెడ్డి నివాస గృహం కూలిపోయింది. బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**వెల్దుర్తి, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామరాంచ గ్రామానికి చెందిన కోనయ్యగారి నవీన్‌రెడ్డి, డాక్టర్ కొనయ్యగారి దివ్య వారి కుమారుడు సిద్ధారెడ్డి జన్మదినం సందర్భంగా దామరాంచ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## పోషణ మాసోత్సవం

**వెల్దుర్తి, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శేరిలా అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాలలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను అంగన్వాడీ ఉపాధ్యాయు రాళ్లదేవలత,లక్ష్మీలఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భం దాల్చడం మొదలుకొని ప్రసవించే వరకు ఇంట్లో తిరే ఆహారంతో పాటు అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలనుగర్భిణీస్త్రీలువినియోగించుకోవాలని ఎప్పటి కప్పుడు ఆరోగ్య నియమాలను పాటించాలన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**కడ్తాల్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని శంషాబాద్ డిసిపి రాజేష్ సూచించారు. రానున్న వినాయక చవితి పండగ దృష్ట్యా కడ్తాల్ మండల పోలీస్, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ శాఖల అధికారులు,సిబ్బందితో పాటు గణేష్ మండప నిర్వాహకులతో కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబిఎ ఫంక్షన్ హాల్‌లో డిసిపి రాజేష్ సమన్వయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న గణేష్ ఉత్సవాలకు మండప నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు సంబంధిత శాఖల అనుమతులను పొందాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, వేణుగోపాల్, బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు కంబాల పరమేష్, జాంగీర్ బాబా, లక్ష్మయ్య, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల అందజేత

**కడ్తాల్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన పీస్ కమిటి సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శంషాబాద్ డిసిపి రాజేష్‌ను స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి శాలువాతో సత్కరించి మట్టి గణపతిని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ముంతాజ్‌బేగం, సిఐ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీసర్పంచ్ వేణుగోపాల్, నరసింహయ్య, సులేమాన్, జహంగీర్‌బాబా, యువజన సంఘాల నాయకులు మహేందర్, అశోక్‌రెడ్డి, రాజు, మహేష్ పాల్గొన్నారు.

# సిద్దిపేట అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** నా ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానని...సిద్దిపేటకు ఓర్వలేక ఇక్కడి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం 190 లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. 150 కోట్లతో సిద్దిపేటలో చేపట్టిన వెటర్నరీ కాలేజీని గద్దలా సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే కొడంగల్‌కు తరలించిన వెటర్నరీ కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకరావాలన్నారు. అసెంబ్లీలో కొట్లాడుతా..సిద్దిపేట అభివృద్ధిని



ఫొటో/సిద్దిపేట-6 : **లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

కొనసాగిస్తానని తెలిపారు. సిఎం రేవంత్‌కు వ్యంగ్యం తప్ప పరిపాలన వ్యవహారం లేదన్నారు. ప్రభుత్వం ప్రతి పక్షాల మీద దాడులు,కక్ష సాధింపులు చేస్తున్నారని తెలిపారు. అరచేతిలో వైకుంఠం చూపించి పాలన ఆగం చేస్తున్నారని తెలిపారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, రాజనర్సు, అత్తర్‌పేట్, మోయిజ్ తదితరులు ఉన్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదె మృతి



మృతి చెందిన గేదేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, సెప్టెంబరు4, ప్రభాతవార్త :** పిడుగు పాటుకు పాడి ఆవు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్టణానికి చెందిన రైతు సావుల చంద్రయ్య రోజు వారిగానే మంగళవారం సాయంత్రం గేదె పాలు పితికి తన వ్యవసాయ క్షేత్రంలో కట్టివేసి ఇంటికివెళ్లి బుధవారం ఉదయం తిరిగి బావి దగ్గరకు వచ్చే సరికి చనిపోయి ఉండడంతో కన్నీటి పర్యంతరమయ్యారు. అయితే తెల్లవారు జామున ఉరుములు,మెరుపులతో కూడినవర్షంలో పిడిగుపడి గేదె చనిపోయిందని స్థానికులు చెబుతున్నారు. గేదె మృతితో రైతు చంద్రయ్య కుటుంబం లక్ష యాభై వేల రూపాయల నష్టం జరిగి ఉంటుందని తెలుస్తోంది, పాడి గేదె మృతి చెందిన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్‌లు రైతు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి బాదిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు.

### తోటపల్లిలో...

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో బుధవారం రోజున పిడుగు పడి పాడి గేదె మృతి చెందినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు తెలిపారు. తోటపల్లి గ్రామానికి చెందిన బంక మల్లవ్వ యాదగిరి అనే రైతు కూలీ కుటుంబంకు ఒక గేదె ఉండగా అది ఇచ్చే పాల ద్వార జీవనం సాగించేవారని పిడుగుపడి గేదె మరణించడంతో వారు జీవనోపాది కోల్పోయారన్నారు. అధికారులు విచారణ చేపట్టి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన

### గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకమండలి



ఏఎంసిచైర్మన్‌గాబాధ్యతలు స్వీకరిస్తున్న వంటేరు నరేందర్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా సర్దార్‌ఖాన్‌తో పాటు పాలకవర్గ సభ్యులుబుధవారం బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌వంటేరునరేందర్‌రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్‌అధిష్టానం ఆదేశాల మేరకు బాధ్యతలుతీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే మంత్రులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతూంకుంట నర్సారెడ్డిఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉంటుందన్నారు. రైతుసంక్షేమానికిపెద్దపీటవేస్తూ గజ్వేల్‌మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమేలక్ష్యంగాకృషిచేయనున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, సముద్రాల హరినాథ్‌గుప్త, మహంకాళిశ్రీనివాస్‌గుప్త, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, డాక్టర్ వాహిద్, యాదగిరి ,నల్ల భానుప్రియ, రామాగౌడ్, నర్సింలుగౌడ్, వెంకట స్వామిలు బాధ్యతలు స్వీకరించగా మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్‌వెస్లీ పాలకమండలి సభ్యులచే బాధ్యతలు స్వీకరింపజేశారు.

## కుటుంబానికి అండగా ఉంటాం : బిజెపి

**బెజ్జంకి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన సందిరి లక్ష్మణ్ చేపల వేటకు వెళ్లి తప్పిపోయి మృతి చెందడడంతో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబ పరిస్థితని ఫోన్ ద్వారా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. బాధిత కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు బోయినపల్లి అనిల్‌రావు, వరుణ్‌రావు, జంగిడి కమలాకర్‌రెడ్డి, వేల్పుల మల్లేశం,రావుల రాజిరెడ్డి, కుంబోజు సాయి ఉన్నారు.

## పేదలకు అండగా ప్రభుత్వం : మైనంపల్లి

**నంగునూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** స్వార్థ రాజకీయాలు వదిలి సేవా కార్యక్రమాలు చేద్దామని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. భారీ వర్షాలతో మండల పరిధిలోని అక్కెనపల్లి మదిర అరెపల్లి గ్రామంలో వరద రావడంతో 28 బుడగ జంగాల కుటుంబాల ఇండ్లలోకి వరద వచ్చి చేరింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బాధితుల వద్దకు చేరుకొని 28 బుడగ జంగాల కుటుంబాలకునిత్యావసర సరుకులు పంపిణీచేసి మాట్లాడారు. పేదలకు అండగా సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. హైడ్రా పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి అక్రమంగా చెరువులు, నాళాలనుఅక్రమించినిర్మించినవాటిని కూల్చివేస్తున్నారనితెలిపారు. హైడ్రాను రాజకీయాలు చేయొద్దన్నారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి,సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, సిద్దిపేటపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుఎం. డి. ఇమామ్(అత్తు) నాయకులు దేవుల పల్లియాదగిరి, గంపమహేందర్‌రావు, పూజల గోపి కృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తప్పేట శంకర్, రాములు, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన బిఆర్ఎస్ నాయకులు

**తొగుట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు రడం భాస్కర్‌గౌడ్ తండ్రి చంద్రాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబీకులు భాస్కంగౌడ్‌ను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు రణం శ్రీనివాస్‌గౌడ్, బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, దోమల కొమరయ్య, సుతారి రమేష్, కుర్మ యాదగిరి, మాధవరెడ్డిగారి చంద్రారెడ్డి, శ్రీధర్, అల్వాల రాజిరెడ్డి, బండారి స్వామిగౌడ్, బ్రాహ్మానందరెడ్డి తదితరులు ఉన్నార్లు.

## వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

**నంగునూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్కెనపల్లిలోని రైతు వేదిక వద్ద ఆశ్రమం పొందిన వరద బాధితులకు సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను దుప్పట్లు, టిఫిన్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వరదముంపుకు గురైన 23 కుటుంబాలకు చెందిన 53మందికి బాధితులు అక్కెనపల్లి రైతు వేదికలో తాత్కాలిక శిబిరం ఏర్పాటు చేశారు. సిదిపేట సీపీ డా॥ అనురాధ ఆదేశాల మేరకు సిద్దిపేట ఏసీపీ మధుతో కలిసి ఆయన దుప్పట్లు,టిఫిన్లు అందజేశారు. ఏ సహాయం కావాలన్న పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## డిగ్రీ కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**వర్గల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మండలకేంద్రమైన వర్గల్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్నివిద్యార్థినిలు ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అధ్యాపకుల పాత్రలను చక్కగా పోషించారు. అధ్యాపకులకు విద్యార్థులు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం కళాశాల ప్రధాన అధ్యాపకులు జి. భాస్కర్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎటిపి ఉమామహేశ్వరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పిడుగుపడి మరణించిన పాడి గేదె

బెజ్జంకి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని తోటపల్లిలో బుధవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి బోయినపల్లి శ్రీనివాస్‌రావుకు చెందిన పాడి గేదె మృతి చెందింది. రోజు మాదిరిగానే బావి దగ్గర కట్టేసి వచ్చారు. తిరిగి బావి దగ్గరికి వెళ్లి చూసే వరకు పాడి గేదె పిడుగుపాటుకు మృతి చెందినట్లు గుర్తించారు.

# కంగ్టి పశువుల ఆసుపత్రికి సుస్తీ : అందుబాటులో లేని మందులు

**కంగ్టి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నో లక్షలు వెచ్చించి పశువులకు ఇచ్చే వ్యాక్సిన్లు, మందు గోలీలు ప్రభుత్వం సరఫరా చేసిన కంగ్టి ఆసుపత్రిలో ఎప్పుడు చూసినా మందులు లేవని పశువుల డాక్టరు సమాధానం ఇస్తుండడాన్ని కంగ్టి గ్రామానికి చెందిన రాజుతన ఆవేదనను విలేకర్ల ముందు వెలిబుచ్చాడు. మండల కేంద్రమైన కంగ్టిలో పశువుల ఆసుపత్రి ఏళ్ల తరబడి నడుస్తుంది. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తమ పశువులకు ఏవైనా రోగాలు సంబవించినపుడు పశువులను ఆసుపత్రికి తీసుకోస్తే ఇక్కడ మందులు లేవని,ఏదో టీకాలు మాత్రమే ఇచ్చి ఇంటికి పంపిస్తారని రాజు తెలిపారు. మండలంలో సుమారు 10 వేలు, గొర్రెలు ఇతరజంతువులుమూగజీవాలు ఉన్నాయి. రాజుకు సంబంధించిన సుమరు ఎనభై గొర్రెలు ఉంటాయని, ఇక్కడ మందులు కొరత ఉండటంతో తాను ప్రతిసారిప్రైవేట్ మెడికల్‌లో కొనుగోలు చేసి పశువులకు సంబంధించిన మందు గోలీలు, ఇంజక్షన్లు తీసుకుంటానని ఆయన తెలిపారు.





కంగ్టిలోని పశువుల ఆసుపత్రి

మండలంలో పెద్ద ఆసుపత్రి ఉన్నప్పటికీ ఆసుపత్రిలో నట్టలమందులు, టానిక్స్ ఆయోడిన్, టెట్రసైక్లిన్, పెన్సిలిన్ వచ్చేదని అలాంటివి ఆసుపత్రికి రావడం లేదని డాక్టరు తెలిపారన్నారు. ఈవిష యమై వెటర్నరీ అసిస్టెంట్‌ను సంప్రదించగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ విదులు నిర్వహిస్తున్నడాక్టరు ముస్తాక్ అలీ వేరే చోటికి ఛార్జిపై వెళుతున్నారని మాకు పై నుంచి ఎలాంటి ఔషదాలు,ప్రభుత్వం సరఫరాచేయడం లేదని తమ దగ్గర ఉన్న వాటితో జనరల్ వైద్యం అంఇస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంగ్టి పశు వైద్య ఆసుపత్రికి మందులు ఇంజక్షన్‌లు సర ఫరా చేయాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు. కాగా డాక్టరు కూడా వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని వారు వేడు కుంటున్నారు.

